అమెరికాలోని కొన్ని ముఖ్య పట్టణాలలో
13 అక్టోబర్ 2013 నుంచి ప్రారంభం



# డాలస్ లో ఘనంగా నాట్స్ బాలల సంబరాలు

Back



అమెరికా తెలుగుజాతిని ఒక్కటి చేసే **ఉత్తర అమెరికా తెలుగుసంఘం నాట్స్** డాలస్ లో అంగరంగ వైభవంగా బాలల సంబరాలు నిర్వహించింది..నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా ప్రతి యేటా నవంబర్ లో బాలల సంబరాలను నాట్స్ ఘనంగా నిర్వహిస్తూ వస్తోంది. ఈ క్రమంలో భాగంగానే ఇటీవల నాట్స్ తెలుగు సంబరాలు ఘనంగా జరిగిన డాలస్ వేదికగా బాలల సంబరాలు జరిగాయి. బాలల్లో ప్రతిభను వెలికితీసేలా హైస్కూలు స్థాయి విద్యార్థులకు తెలుగు లో ఆట, పాట, చదరంగంలో పోటీలు నిర్వహించారు.. దాదాపు 125 మంది చిన్నారులు ఈ బాలల సంబరాల పోటీల్లో పాల్గొన్నారు. కూచిపూడి, జానపదం, పాటల పోటీల్లో చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించారు.. అటు చదరంగంలోనూ తమ టాలెంట్ చూపెట్టారు.. బాలల ప్రతిభ ప్రదర్శనతో ఈ సంబరాలు ఆద్యంతం కన్నుల పండువగా జరిగాయి. నాట్స్ తెలుగు సంబరాలను ఘనంగా నిర్వహించిన నాట్స్ డాలస్ టీం.. బాలల సంబరాలను కూడా గ్రాండ్ సక్సెస్ చేసింది. ప్రతికూల వాతావరణంలో కూడా దాదాపు 200 తెలుగు కుటుంబాలు ఈ బాలల సంబరాల్లో పాలుపంచుకున్నాయి.. డాలస్ లో నాట్స్ ఏ కార్యక్రమం చేపట్టినా దానికి మంచి స్పందన లభిస్తుందని... ఇదే తమలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని నాట్స్ డాలస్ టీం తెలిపింది. ఇక ముందు కూడా తెలుగువారి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని.. టీం నాయకులు చెప్పుకొచ్చారు. బాలల సంబరాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి నాట్స్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.

Like our Page for Political, NRI & Entertainment News

https://www.facebook.com/telugutimesusa

## సినిమా వార్తలు


ఇనార్బిట్ మాల్‌లో 'ప్రేమ ఇష్క కాదల్' టీమ్ హల్‌చల్


నాకు ఇంటర్ సెకెండియర్ లాంటిది: సుధీర్‌బాబు


నిజాలు చెప్పడానికే రాస్తున్నా!


నోరు మెదిపిన రాజమండ్రి సుందరి!



మళ్ళీ షోలే వస్తుంది!


విష్ణు విజ్ఞప్తికి వర్మ అంగీకారం!

మరికొన్ని

## EXPLORE RELATED CONTENT...

- డిట్రాయిట్‌లో ఘనంగా దీపావళి సంబరాలు
- డాలస్ లో ఘనంగా నాట్స్ బాలల సంబరాలు



© 2013 తెలుగుటైమ్స్.నెట్ I All rights reserved.